# సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెని ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్

## తిరుపతి

**నుండి,**
ది చీఫ్ జనరల్ మేనేజర్ / ఆర్.ఎ.సి. & ఐ.పి.సి.
ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్,
ప్రధాన కార్యాలయము,
డోర్. నెం. 19-13-65/A,
శ్రీనివాసపురం, తిరుపతి.

**కు,**
శ్రీ వి. శ్రీనివాసరావు
రాష్ట్ర కార్యదర్శి
ఇంటినెం.27-30-9 సిపిఐ(ఎమ్)
స్టేట్ కమిటీ ఆఫీసు, ఆకులవారి స్ట్రీట్
గవర్నర్‌పేట, విజయవాడ
ఫోన్ నెం.0866-2577202

లేఖ.నెం.సి.జి.యమ్/ఆర్.ఎ.సి.& ఐ.పి.సి/ ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్ /జియం/ఆర్.ఎ.సి / ఎఫ్.నెం. /డి.నెం. 421 / 23, తేది. 30 -12-2023

ఆర్యా,

**విషయము :** 2024-2025 సంవత్సరమునకు ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్ యొక్క ఎ.ఆర్.ఆర్ మరియు టారిఫ్ ప్రతిపాదనలు - శ్రీ వి. శ్రీనివాసరావు, విజయవాడ వారి సూచనలు మరియు అభ్యంతరముల గురించి.

**సూచిక :** శ్రీ వి. శ్రీనివాసరావు, విజయవాడ వారి లేఖ తేది. 11-12-2023

*****

పై సూచికలో, ఆ॥సం॥ 2024-2025 నకు గౌరవ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి వారి వద్ద ఎపిఎస్‌పిడిసిఎల్ ప్రతిపాదించిన ఎ.ఆర్.ఆర్ మరియు టారిఫ్ ప్రతిపాదనలపై శ్రీ వి. శ్రీనివాసరావు, విజయవాడ వారు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి వారికి పంపిన సూచనలు మరియు అభ్యంతరాలను పరిశీలించిన మీదట ఈ క్రింది విధముగా సమాధానములు డిస్కం పరిధిలో పొందుపరచడమైనది.

రానున్న ఆర్థిక సంవత్సరానికి ఎ.ఆర్.ఆర్.ను అలాగే ఐదు సంవత్సరాలకు సంబంధించిన మల్టీ ఇయర్ టారిఫ్ ప్రపోజల్సును ఎ.పి.ఈ.ఆర్.సి. దినపత్రికల్లో ప్రచురించి వాటిపై పబ్లిక్ హియరింగు తేదీలు నిర్ణయించింది. పబ్లిక్ హియరింగ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చేస్తామని ప్రకటించారు.

పబ్లిక్ హియరింగ్‌ను కరోనా సమయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఇప్పుడు సంపూర్ణంగా సాధారణ పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో ప్రతి డిస్కం ప్రధాన కార్యాలయంలోనూ అలాగే అక్కడి ప్రధాన నగరంలోనూ అంటే రాష్ట్రంలో ఆరు చోట్ల భౌతికంగా ఒక్కో రోజుచొప్పున నిర్వహించాలని ఎ.పి.ఈ.ఆర్.సి.ని కోరుతున్నాను. లేదా కనీసం పాతపద్ధతిలో డిస్కాం ప్రధాన కేంద్రాలలో నిర్వహించాలి.

జ) గౌరవ కమీషన్ పరిధిలోనిది.

మల్టీ ఇయర్ టారిఫ్ 2024-25 ఆర్థిక సంవత్సరం నుండి 2028-29 వరకు ప్రతిపాదించారు. నిజానికి ఎంవైటికి స్థూలంగా లోబడి ప్రతి ఏటా ఏ.ఆర్.ఆర్ సమర్పించాలి. కానీ ఈ సంవత్సరం ఏకకాలంలో రెండిటినీ చర్చించడం సబబు కాదు. కాబట్టి తొలుత ఎంవైటీపై పబ్లిక్ హియరింగ్ నిర్వహించి తదనంతరం ఏఆర్ఆర్‌పై పబ్లిక్ హియరింగ్‌ను నిర్వహించడం అవసరం. ఆ రీత్యా పబ్లిక్ హియరింగ్ తేదీలను విడదీసి రీషెడ్యూల్ చేయాలని కోరుతున్నారు.

పై అంశాలను పరిశీలించి సానుకూల నిర్ణయాలు చేయగలరని కోరుతున్నాను.

జ) రెగ్యులేషన్ సంఖ్య 4/2005 ప్రకారము పంపిణీ వ్యాపారమునకు ఆదాయ ఆవశ్యకత మరియు టారిఫ్‌లను నియంత్రణ కాలవ్యవధి మొత్తమునకు (సంవత్సరం వారిగా) సమర్పించవలెను. అందువలన వార్షిక ప్రాతిపదికన సమర్పించవలెనను అభ్యంతరదారు వాదన సమంజసం కాదు.

పంపిణీ మరియు రిటైల్ సరఫరా ఎ.ఆర్.ఆర్.లపై విడిగా పబ్లిక్ హియరింగ్ నిర్వహించుట వలన ఒకే అభ్యంతరదారు రెండు ఎఆర్ఆర్‌లపై అభిప్రాయములు / సూచనలు / అభ్యంతరములు వ్యక్తం చేయవలెననుకొన్నపుడు రెండు సార్లు కమీషన్ ముందు హాజరు కావలసియుండును. అది కాల హరణమునకు దారితీయును. అందు వలన పబ్లిక్ హియరింగ్ తేదీలను విడదీసి రీషెడ్యూల్ చేయవలెనను అభ్యంతరదారు సూచన సమర్ధనీయం కాదు.

**చీఫ్ జనరల్ మేనేజర్ / ఆర్.ఎ.సి. & ఐ.పి.సి.**

**దీని నకలు క్రిందివారికి పంపడమైనది :**

1. **ది సెక్రటరి, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (APERC), 11-4-660, 4 వ అంతస్తు, సింగరేణి భవన్, రెడ్‌హిల్స్, హైదరాబాదు**

B/C

DESPATCHED 02/01/24